రైతు రుణమాఫీపై కాంగ్రెస్ నాయకులు సంబరాలు

హుజూరాబాద్ టౌన్, జులై 18 (ప్రభన్యూస్) : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతు రుణమాఫీని గురువారం సాయంత్రం లాంఛనంగా ప్రారంభించగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు రుణమాఫీ సంబరాలు జరుపుకున్నారు. హుజూరాబాద్ కేసి క్యాంప్‌లోని రైతు వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీని ప్రారంభించిన వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించిన తర్వాత స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్‌ల పెక్లీస్‌కి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఆర్థికంగా పెనుభారమే అయిన వ్యవసాయ రుణాల మాఫీ ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. రైతు రుణమాఫీ పట్ల అన్నదాతల్లో సంతోషం కనబడుతుందన్నారు. ఈ సంబరాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్ళు పాల్గొన్నారు.

సంబరాల్లో ప్రణవ్‌తో మహిళా నాయకురాళ్లు

సీఎం, మంత్రి, వొడితల ప్రణవ్ పెక్లీస్‌కి పాలాభిషేకం

వర్షకాలంలో జాగ్రత్త తీసుకోకుంటే ప్రాణాలకు ముప్పు

కరీంనగర్, జూలై 18 (ప్రభన్యూస్) : నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్ కరీంనగర్ సర్కిల్ పరిధిలో వినియోగదారులకు విద్యుత్ ప్రమాదాల పట్ల అవగాహన కల్పిస్తున్నామని సూపెరింటెండింగ్ ఇంజనీర్ వడ్లకొండ గంగాధర్ తెలిపారు. బట్టలు ఆరవేసే జి.ఐ దండెం వైర్లపైనుండి విద్యుత్ వైర్లు వెల్లడం వలన విద్యుత్ వైర్లలో ఇన్సులేషన్ సరిగ్గా లేకపోవడం వలన దండెంలకు విద్యుత్ సరఫరా అయ్యి షాక్ గురయ్యే ప్రమాదం ఉందని, ప్లాస్టిక్ దండాలను ఉపయోగించాలని కోరారు. ఇంటి ముందు రేకులకు కూడా విద్యుత్ సరఫరా అయ్యే ప్రమాదం ఉందని వివరించారు. విద్యుత్ సరఫరా వైర్లను ఎట్టి పరిస్థితుల్లో దండాలకు, రేకులకు తగలకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. తరచుగా విద్యుత్ ప్రమాదాలు జరగడం ఆందోళన కలుగుతుందని ఇవి ప్రధానంగా భద్రత పట్ల నిర్లక్ష్యం , అవగాహన లోపం వలన విద్యుత్ వినియోగదారుల గృహాలలోని నాణ్యమైన వైరింగ్ లేకపోవడం వల్ల , నాసిరకం విద్యుత్ పరికరాలు వాడటం వలన, రైతులు స్విచ్ బోర్డు,మోటార్ స్టార్టర్‌ల దగ్గర భద్రత ప్రమాణాలు (ఎర్తింగ్) పాటించకపోవడం వలన విద్యుత్ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయని అన్నారు.

- విద్యుత్ ప్రమాదాల నివారణకు అనుసరించవలసిన సూచనలు..

రైతులు తమ వ్యవసాయ అవసరాల నిమిత్తం, వ్యవసాయ పంపు సెట్లను వినియోగించినప్పుడు కరెంటు మోటార్లు, ఫుట్ వాల్వులు, సర్వీసు వైర్లకు ఇన్సులేషన్ విద్యుత్ ప్రసారం జరిగి ప్రమాదాలు జరుగుతున్నాయి. కరెంటు మోటార్లను , పైపులను, ఫుట్ వాల్వులను కాని ఏమరపాటుతో తాకకూడదు. వ్యవసాయ పంపుసెట్లను, స్టార్టర్లను విధిగా ఎర్త్ చేయవలెను. విద్యుత్ ప్రమాదాలు ఎర్త్ చేయబడని పరికరాల వల్లే జరుగుతాయి. ఎర్త్ చేయబడని మోటార్లు, స్టార్టర్లు, జి.ఐ. పైపులు , ఫుట్ వాల్వ్లు తాకడం అత్యంత ప్రమాదకరం. ఎర్తింగ్ అనేది చాలా సులభంగా చేసుకోవచ్చు. రైతులు, వినియోగదారులు స్వయంగా తమ సొంత కరెంట్ పనులను చేసుకొని నిండు ప్రాణాలు కోల్పుతున్నారని, చాల బాధాకరమని, అర్హత కలిగిన ఎలక్ట్రిషియన్‌తో పనులు చేసుకొగలని విజ్ఞప్తి చేస్తున్నారు. చాల యాజమానులు పశువులను మేతకు తీసుకువెళ్ళినప్పుడు కరెంట్ ట్రాన్స్ ఫార్మర్లు , స్థంబాలు దగ్గరికి వెళ్లకుండా కాపరి వాళ్ళు జాగ్రత్త వహించాలని కోరారు . వర్షాకాలంలో తడిగా స్థంబాలు ఉండటం చేత ప్రమాదాలు జరిగే ఆవకాశం ఉందని జాగ్రత్త వహించాలని అన్నారు . ఇంటి వైరింగ్ కు సరైన ఎర్తింగ్ చేయాలని, నాణ్యమైన ప్లగ్గులు,సెల్ ఫోన్ చార్జర్లను ఉపయోగించాలి. ట్రాన్స్ ఫార్మర్ల వద్ద అనధికారంగా ఫ్యూజులు మార్చడం, రిపేరుచేయడం, ఎబి స్విచ్లు ఆపరేట్ చేయడం,కాలిన తీగలను సరిచేయడం ప్రమాదకరం. వ్యవసాయ పంపుసెట్లకు ఫేజ్ కన్వర్టర్ వాడుట నిషేధం, శిక్షార్హులు మోటారు, పంపుసెట్లకు ఏదైనా సాంకేతిక లోపం తలెత్తితే స్వంతంగా సరిచేద్దామని ప్రయత్నిస్తే ప్రాణనష్టం,హాని జరగవచ్చు. మోటారు రిపేరు తెలిసిన వారిచేతనే రిపేర్లు చేయించండి. వ్యవసాయ మోటార్లకు ,గృహాలలో అతుకులు లేని సర్వీసు వైరును మాత్రమే ఉపయోగించండి. కరెంటు లైన్ల క్రింద పందిరిలు వేసి ప్రమాదాలకు గురవుతున్నారు. పందిరిలు వేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోగలరు. చేపల వేటకు విద్యుత్ తీగలను అమర్చి చేపలను పట్టడం వలన షాక్ గురై చనిపోతున్నారు. చేపలు పట్టడానికి విద్యుత్ తీగలు అమర్చడం చట్ట విరుద్ధం. బోరు వేసినప్పుడు ,బోరు పైపులను తీసినప్పుడు పైన విద్యుత్ వైర్లు తాకి కొందరు చనిపోతున్నారు. బోర్లు పైన విద్యుత్తు వైర్లు ఉన్నాయో లేదో ఒకసారి చూసుకొని జాగ్రత్తగా బోర్లు వేయాలని కోరుచున్నాం. జెండా ఎగుర వేస్తునప్పుడు ఆ జెండా పైపులు రోడ్డు పై వైర్లకు తాకకుండా జాగ్రత్త వహించాలని, వరి కోతల సమయంలో హార్వెస్టర్ల పైకి వెళ్ళినప్పుడు విద్యుత్ తీగలకు తగిలి ప్రమదాలు జరుగుతున్నాయి జాగ్రత్త వహించండి. వ్యవసాయ మోటార్లకు విద్యుత్తు వైర్లు నేల పై నుండి తీసుకువెళ్ళుతున్నారు. బాటసారులు ఆ వైర్లు చూడకుండా వెళ్ళుతు విద్యుత్ ప్రమాదాలకు గురవుతున్నారు. నేల పై నుంచి విద్యుత్ వైర్లు వేయకూడదు. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టి తడి చేతులతో తాకి మాట్లాడడం వలన షాక్‌కు గురై చనిపోతున్నారు. చార్జింగ్ బంద్ చేసి మాట్లాడాలని వినియోగదారులను కోరారు. కొన్ని చోట్ల జంతువుల నుండి పంట రక్షణ కొరకు విద్యుత్తు ఫెన్సింగ్ వేస్తున్నారు. ఇది చట్ట రిత్య నేరం, పంట చుట్టు విద్యుత్తు ఫెన్సింగ్ ఉన్నచోట జాగ్రత్త చాలా అవసరం అటు వైపు వెళ్ళకుండ జాగ్రత్త వహించాలి. పాలాలకు విద్యుత్ కంచెలు వేయరాదు. వర్షాలు కురిసినప్పుడు తడిసిన విద్యుత్ స్తంభాల స్టేవైరు,సపోర్టు వైరును, తడిచిన విద్యుత్ ఉపకరణాలను తాకరాదు. తెగిపడిన, వేలాడుతున్న, వదులుగా, తక్కువ ఎత్తులో ఉన్న విద్యుత్ తీగలను తాకరాదు, గమనించిన వెంటనే సంబందిత విద్యుత్ సిబ్బందికి తెలపాలి. ఎవరికైనా పొరపాటున కరెంట్ షాక్ సంభవిస్తే దగ్గరలోని వ్యక్తులు షాక్‌కు గురైన వ్యక్తిని రక్షించాలన్న ఆతృతతో ప్రమాదం సంభవించిన వ్యక్తిని ముట్టుకోరాదు. షాక్‌కు గురైన వ్యక్తిని వేరు చేయడానికి విద్యుత్ ప్రవహించని (కర్ర, ప్లాస్టిక్ లాంటి) వస్తువులను వాడడమే సరియైన పరిష్కారం.గ్రామీణ వినియోగదారులు తమ పరిధి లోని క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది లైన్మెన్, లైన్ ఇన్స్పెక్టర్, సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ , సబ్ ఇంజనీర్ , సెక్షన్ ఆఫీసర్‌ను సంప్రదించి వారి సేవలను పొందండి. మీ నెలవారీ కరెంట్ బిల్లులో ముద్రించిన ఏఈ ఫోన్ నెంబర్ ముద్రించి ఉంటుంది. ఆ నెంబర్‌ను సంప్రదించి సేవలు పొందవచ్చని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న వడ్లకొండ గంగాధర్

ఆల్ఫోర్స్‌లో ఆకట్టుకున్న మాక్ పోలింగ్

- పోలింగ్ విధి విధానాలపై విద్యార్థులకు అవగాహన

హుజూరాబాద్ టౌన్, జులై 18 (ప్రభన్యూస్) : హుజూరాబాద్ పట్టణం బండ అంకూస్ వాడలోని ఆల్ఫోర్స్ జీనియస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం నిర్వహించిన మాక్ పోలింగ్ (హౌజ్ పోలింగ్) ఆకట్టుకుంది. విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ, పోలింగ్ విధి విధానాలపై అవగాహన కల్పించారు. పాఠశాలలో తరగతి గదులను వివిధ హౌజ్‌లుగా విభజించి ఎన్నికల్లో పోటీ చేసిన విద్యార్థులకు గుర్తులు కేటాయించగా తోటి విద్యార్థులు హౌజ్‌లకు వెళ్లి ప్రచారం చేసి ఓట్లు వేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ చైర్మన్ వి. నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ...దేశ ప్రజల ప్రగతికి ఎన్నికలే కీలకమని, దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు విద్యార్థుల కృషి ఎంతగానో అవసరమన్నారు. విద్యార్థుల్లో భారతీయ ఎన్నికల విధానం పై అవగాహన కల్పించడం సంతోషంగా ఉందన్నారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించడం, ఓటు హక్కు ప్రాధాన్యతపై పిల్లలకు అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలింగ్‌లో పాల్గొన్న విద్యార్థులు

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా శేఖర్‌రావుకు అవకాశం కల్పించాలి

మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

హుజూరాబాద్ టౌన్, జులై 18 (ప్రభన్యూస్) : రాబోయే కరీంనగర్, మెదక్, నిజాంబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటువిద్యాసంస్థల, ఉపాధ్యాయుల సమస్యల కోసం తీవ్రంగా కృషి చేస్తున్న ట్రస్మా రాష్ట్ర నాయకులు యాదగిరి శేఖర్‌రావుకు విద్యావంతులు ఈ సారి అవకాశం కల్పించాలని ట్రస్మా హుజురాబాద్ అధ్యక్షులు వకుళాభరణం వెంకటేశ్వర్లు కోరారు. గురువారం ఆయన హుజురాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ...గత పట్టభద్రుల ఎన్నికల సమయంలో పోటీ చేయడానికి ముందుకు వచ్చిన యాదగిరి శేఖర్‌రావును అప్పటి ఉద్యోగ సంఘ నాయకుడు మామిళ్ల చంద్రశేఖర్‌గౌడ్ కు మద్దతుగా ఉపసంహరించుకున్నారని అన్నారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ప్రైవేటువిద్యాసంస్థల, ఉపాధ్యాయుల నిరుద్యోగుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న యాదగిరిశేఖర్‌రావు అభ్యర్థి అయితే సమస్యలు ప్రభుత్వంతో కోట్లాడి పరిష్కరిస్తారని, అందుకు ట్రస్మా ఆయనకు మద్దతుగా నిస్తుందన్నారు. పట్టభద్రుల నియోజకవర్గాలలో ఉన్న అన్ని ట్రస్మా సభ్యులు ,ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులంతా ఆయనకు మద్దతుగా నిలుస్తారని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా నాయకులు బద్దుల రాజ్ కుమార్, మాడిశెట్టి ప్రసాద్, రవీందర్‌రెడ్డి, కోటేశ్వర్ యాదవ్, విజయపాల్‌రెడ్డి, గోపాల్, వెంగళరావు, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విరాళం

కరీంనగర్ , జూలై 18 (ప్రభన్యూస్) : కరీంనగర్‌లోని హౌసింగ్ బోర్డు సమీపంలో నిర్మిస్తున్న శ్రీ సరస్వతి శిశు మందిర్‌కు డాక్టర్ కోమల్ల ప్రశాంతి రూ. 50 వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహణ కమిటి అధ్యక్షుడు డా. రమణచారి, పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విశ్వ హిందూ పరిషత్ ప్రాంత సేవా ప్రముఖ్ కోమల్ల రాజేందర్ రెడ్డి డా. వెంకటేశ్వర్ రెడ్డి ప్రదానోపాధ్యాయులు సముద్రాల రాజమౌళి పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

గన్నేరువరం, జూలై 18 (ప్రభన్యూస్): పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి బాధితునికి పోలీసులు అందజేశారు. సబ్ ఇన్స్పెక్టర్ తాండ్ర నరేశ్ తెలిపిన వివరాల ప్రకారం తిమ్మాపూర్ మండలం పచ్చునూర్ గ్రామానికి చెందిన కుంబం రవి కొద్ది రోజుల క్రితం గన్నేరువరం మండల పరిధిలోని హన్మాజిపల్లి నుండి వెళ్ళుతుండగా పోగొట్టుకున్నాడు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా ఎస్సై ఆదర్యంలో పోలీసు సిబ్బంది సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) పోర్టల్‌లో సెల్ ఫోన్ వివరాలు నమోదు చేసి బ్లాక్ చేశారు. పోయిన ఫోన్ స్వాధీన పరుచుకున్న తర్వాత బాదితున్ని గన్నేరు వరం పోలీసు స్టేషన్‌కు పిలిపించి సెల్ ఫోన్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరి సెల్ ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే సిఇఐఆర్ పోర్టల్‌ను వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025

సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **29.07.2024న మ॥03.00గం॥లకు** వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	103942510770	పోచంపెల్లి శ్రీనివాస్	తండ్రి పోచంపల్లి	1-15, భూపతిపూర్, భూపతిపురం, సుల్తానాబాద్ మండలం, కరీంనగర్ తెలంగాణ - 505186	16/03/2024	214,228.4

వేలం తేది : 29.07.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్